క్లుప్తంగా

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో మహిళలు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 21వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందిస్తున్న రవిగౌడ్

జ్యోతినగర్: సమాజ సేవ, పేదలకు సాయం చేయడంలో భగవతి యూత్ ముందుంటుందని శ్రీభగవతి యూత్ అధ్యక్షులు కంకటి రవిగౌడ్, మాచిడి మహేందర్‌గౌడ్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన కుమ్మరి మహేందర్–స్వప్న దంపతుల కుమార్తె స్ఫూర్తి ప్రధాయని క్రికెట్‌లో రాణిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన శిక్షణకు ఆమె వెళ్లలేకపోతోంది. దీంతో ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌కు చెందిన శ్రీభగవతి యూత్ అధ్యక్షుడు కంకటి రవిగౌడ్, సభ్యులు కలిసి ఆమెకు రూ.30వేలు బుధవారం అందించారు. పైడ సాయి, రాంపల్లి శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, రాగిడి హరీశ్‌రెడ్డి, బుద్దె సతీశ్, బత్తిని శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వనమహోత్సవం

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, ఎంపీవో అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మొక్కలు నాటారు. కార్యదర్శి ముజీబుద్దీన్ మహ్మద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలగంగాధర తిలక్ జయంతి



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖనిటౌన్: లోకమాన్య బాలగంగాధర తిలక్ జయంతిని విశ్వహిందూ పరిషత్ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక తిలక్‌నగర్ డౌన్‌లోని బాలగంగాధర్ తిలక్ విగ్రహం వద్ద బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మేడగోని రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నేరేడుకొమ్మ వెంకటస్వామి, కొమ్మ వేణు, కొటం సతీశ్, అడిగొప్పుల రాజు, మునిగాల సంపత్, చక్రపాణి, శ్రావణ్, శ్రీధర్, భవాని, తిరుమల, సంధ్య, వనజ, అంజన్న పాల్గొన్నారు.

అందుబాటులో సరిపడా యూరియా నిల్వలు

పాలకుర్తి: మండల పరిధిలోని రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందొద్దని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల ఫర్టిలైజర్స్ షాపులను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా నిల్వలను పరిశీలించారు. మండల వ్యాప్తంగా ప్రస్తుతం 71.86మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు అవసరం మేరకు వినియోగించుకోవాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించినాఆ, అధిక ధరలకు విక్రయించినా సంబంధిత షాపుల డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. యూరియా విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే రైతులు ఆయా గ్రామాల క్లస్టర్ పరిధిలో ఏఈవోలను సంప్రదించి వివరాలు తెలియజేయాలన్నారు. ఏఈవోలు శశిధర్, యోజన, సుష్మ ఉన్నారు.

ముస్త్యాలలో బోర్‌వెల్ ఏర్పాటు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగిరి మండలం ముస్త్యాలలో సింగరేణి ఆధ్వర్యంలో బుధవారం బోర్‌వెల్ వేశారు. గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ లావణ్య గ్రామంలో తాగునీటి సమస్య ఉందని, బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి ఆర్జీ–1 సింగరేణి జీఎంకు ఫోన్ చేసి ముస్త్యాలకు బోర్‌వెల్ మంజూరు చేయాలని సూచించారని లావణ్య పేర్కొన్నారు. బుధవారం సింగరేణి అధికారులు బోర్‌వెల్ వేయించారు. మంత్రికి, సింగరేణి అధికారులకు, మాజీ సర్పంచ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పైప్‌లైన్ పనులు.. ఇష్టారాజ్యం

- నిబంధనలు పాటించని కాంట్రాక్టర్



పైప్‌లైన్ కింద ఇసుక, డస్ట్ నింపకుండా పనులు చేస్తున్న దృశ్యం

జ్యోతినగర్: మున్సిపల్ అంటేనే పర్యవేక్షణ ఉండదు.. ఉన్నా ఏమీ కాదు అనే చందంగా కొందరు కాంట్రాక్టర్లు పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ జంగాలపల్లె సమీపంలోని డబుల్‌బెడ్రూం ఇళ్లకు మంచినీటి సదుపాయం కల్పించేందుకు టెండర్లు పిలవగా ఓ కాంట్రాక్టర్ పనులు దక్కించుకుని పనులు ప్రారంభించారు. పైప్‌లైన్ వేసే సమయంలో తవ్విన గుంతలో ముందుగా ఇసుక లేదా, స్టోన్ డస్ట్ పోసి లెవల్ చేసిన అనంతరం పైప్‌లైన్ వేయాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ సింధూర కళాశాల సమీపంలో పైప్‌లైన్ వేసే క్రమంలో ఎలాంటి ఇసుక, స్టోన్ డస్ట్ వేయకుండా పనులు కొనసాగిస్తున్నారు. సంబంధిత మున్సిపల్ ఈఈ రామన్‌ను వివరణ కోరగా పైప్‌లైన్ వేసే సమయంలో స్టోన్ డస్ట్ వేయాలని నిబంధన ఉందని, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రమేశ్

సుల్తానాబాద్: భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్ సూచించారు. మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి నీరు నిలిచిన ప్రాంతాన్ని ఆయన బుధవారం సందర్శించారు. జేసీబీ సహకారంతో నిలిచిన నీటిని తొలగించారు. ఇళ్లలోకి వరద నీరు రాకుండా డ్రైన్ ద్వారా వర్షం నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మూడురోజులు భారీ వర్ష సూచన ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అధికారులు నాగరాజు, రాయుడు, శానిటేషన్ సిబ్బంది శ్రావణ్‌కుమార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



ధర్మారం: ఎస్ఎఫ్ఐ నాయకులతో విద్యార్థులు



గోదావరిఖనిటౌన్: బంద్‌లో పాల్గొన్న నాయకులు

ధర్మారం: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరు మండల కేంద్రంలో బుధవారం విద్యాసంస్థలు బందులో పాల్గొన్నాయి. ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు శివ శశివర్ధన్ ఆధ్వర్యంలో నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ చేయించారు. శివ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజేశ్, ధనుష్, ప్రణయ్, సంతోష్ పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు గొడిసెల ప్రణీత్, అభినయ్, రాకేశ్, ప్రకాశ్, తరుణ్, యూసుఫ్, అభిలాష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• వేతనాలు చెల్లించాలి

ధర్మారం: మూడునెలల జీతాలు చెల్లించాలని కోరుతూ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్మారం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి బుధవారం మండల పంచాయతీ ఆపరేటర్లు వినతిపత్రం అందించారు. మూడునెలలుగా జీతాలు రాకపోవటంతో ఇబ్బందులకు గురవుతున్నామని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. రెగ్యులర్‌గా జీతాలు చెల్లిస్తూ, ఉద్యోగాలకు భద్రత కల్పించాలని కోరారు. అసోసియేషన్ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు సరిత, నాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

• డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి మూడురోజుల జైలు

గోదావరిఖని: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వ్యక్తికి మూడురోజుల జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన ఆరుగురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ ఎదుట హాజరుపరచగా ఐదుగురికి రూ.10వేల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ రెండోసారి పట్టుబడిన బొంకూరి శ్యామ్‌సుందర్‌కు మూడురోజుల జైలు శిక్ష విధించారు. అతడిని కరీంనగర్ జిల్లా జైలుకు పంపించినట్లు ట్రాఫిక్ సీఐ పేర్కొన్నారు.

• ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

పాలకుర్తి: మండల పరిషత్ కార్యాలయంలో ఈ–పంచాయతీ, ఆర్‌జీఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది బుధవారం తమ డిమాండ్ల పరిష్కరించాలని ఎంపీడీవో రామ్మోహనచారికి వినతిపత్రం అందించారు. గతంలో నెల వేతనం రూ.22,750 చెల్లించేవారని, ప్రస్తుతం రూ.19,500 మాత్రమే జమవుతున్నాయన్నారు. అదేవిధంగా వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు నెలనెలా అందించాలని కోరారు.

• కరెంట్ షాక్‌తో గేదె మృతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామానికి చెందిన మేకల సదయ్యకు చెందిన గేదె బుధవారం విద్యుత్‌షాక్‌కు గురై మరణించింది. ట్రాన్స్‌ఫార్మర్‌కు అమర్చిన తీగ తగలడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. గేదె మృతి చెందడంతో దాదాపు రూ.50వేల నష్టం జరిగిందని, ప్రభుత్వ సాయం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

• విద్యుత్ షాక్‌తో గొర్రె మృతి

రామగిరి: మండలంలోని బుధవారంపేట శివారులో విద్యుత్ షాక్‌తో గొర్రె మృతి చెందింది. పుట్టపాక పరిధిలోని సల్లపల్లికి చెందిన కొమ్ము శ్రీనివాస్‌కు చెందిన గొర్రెలు బుధవారంపేట శివారులో మేస్తుండగా విద్యుత్ స్తంభం పక్కన ఉన్న వైర్లు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గొర్రె విలువ సుమారు రూ.20వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

• ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకారం

ముత్తారం: మండలంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేస్తామని ముత్తారం తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో సురేశ్, ఎస్ఐ నరేశ్‌తో కలిసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పూర్తికి లబ్ధిదారులకు కావాల్సిన సహకారాలు అందించాలని ఆయన చర్చించారు. ఆర్థికంగా వెనకబడిన లబ్ధిదారులను గుర్తించి ఇంటి నిర్మాణానికి కావాల్సిన సామగ్రి ఇటుక, మేస్త్రి ఖర్చులు తగ్గించేలా వారితో మాట్లాడుదామన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఆర్థికంగా లేని లబ్ధిదారులు అధికారులను సంప్రదిస్తే వారికి వీలైనంత సహకారం అందిస్తామన్నారు.

• మానేరు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలి

ఓదెల: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలోని మానేరు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ధీరజ్‌కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయాశాఖల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మానేరు ప్రాంతవాసులైన కనగర్తి, మడక, గుంపుల, ఇందుర్తి ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యవసాయ పనుల మీద మానేరుకు వెళ్లొద్దన్నారు. ఎంపీడీవో జి.తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

• అనారోగ్యంతో ఈసీ ఏఎన్ఎం మృతి

సుల్తానాబాద్: పట్టణంలోని అశోక్‌నగర్ సబ్ సెంటర్ యూరోపియన్ స్కీం (ఈసీ) ఏఎన్ఎం శారద అనారోగ్యంతో బుధవారం ఆస్పత్రిలో మృతి చెందినట్లు సుల్తానాబాద్ వైద్యులు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

• ప్రభుత్వ పాఠశాలకు 50బెంచీలు మంజూరు

ధర్మారం: గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ ప్రభుత్వ పాఠశాలకు విశాఖట్రస్టు చైర్మన్ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి 50 బెంచీలు మంజూరు చేసినట్లు ట్రస్టు కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ తెలిపారు. ఫర్నిచర్ లేక పాఠశాల విద్యార్థులుఅవస్థలు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే బెంచీలు మంజూరు చేసినట్లు సూర్యనారాయణ తెలిపారు.

• జక్కన్నపల్లిలో గంజాయి పట్టివేత

ధర్మారం: ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని జక్కన్నపల్లికి చెందిన గోగు ప్రశాంత్ బుధవారం గంజాయి అమ్ముతుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ధర్మారం ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ప్రశాంత్ గంజాయి అమ్ముతున్నాడనే సమాచారం మేరకు తనిఖీ చేయగా 70గ్రాముల గంజాయి లభించినట్లు ఎస్సై పేర్కొన్నారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

• డ్రైనేజీ పనులు నిలిపివేయాలి

రామగిరి: మండలంలోని రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి సింగరేణి నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను నిలిపివేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. డ్రైనేజీని బుధవారం ఆయన పరిశీలించారు. భారీ వర్షాలు వస్తే పాఠశాలలోకి వరద వచ్చే ప్రమాదం ఉందన్నారు. పాఠశాల మురికిగుంటగా మారే ప్రమాదం ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే డ్రైనేజీ పనులను నిలిపివేయాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ఉన్నారు.

మందకృష్ణ రాకకు భారీ ఏర్పాట్లు

గోదావరిఖని: గోదావరిఖనికి ఈనెల25 వస్తున్న మందకృష్ణ రాకకు భారీ ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు పొంది మొదటిసారిగా ఇక్కడికి వస్తున్న సందర్భంగా స్వాగతం పలకనున్నట్లు వివరించారు. స్థానిక దుర్గానగర్‌లోని ఆర్కేగార్డెన్‌లో ఆత్మీయ సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. మాదిగ ఫెడరేషన్ నాయకులు సొప్పదండి దుర్గాప్రసాద్, బొంకూరి మోహన్, మంథని సంపత్, ఆశయ్య, ఆకునూరి రాజయ్య, అశోక్, గడ్డం శంకర్, యుగేందర్ పాల్గొన్నారు.

సోషల్ మీడియా పోస్టులపై పోలీసుల నిఘా

యైటింక్లయిన్‌కాలనీ: సోషల్ మీడియాలో ఇష్టారీతిలో పెడుతున్న పోస్టులపై పోలీసుల నిఘా ఉంటుందని గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్.ప్రసాద్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో చట్ట వ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్ చేసుకొని, మరికొందరు మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖులపై, ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. పోస్టులు షేర్ చేసే వారు జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు.

నిల్వ నీటి తొలగింపు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో రెండో వార్డులో వర్షం నీటితో ఇళ్లల్లోకి నీరు చేరి దుర్గంధంతోపాటు దోమలు వ్యాపిస్తున్నాయి. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ బుధవారం సమస్యను పరిష్కరించారు. జేసీబీ సాయంతో నీటిని ఒర్రెలోకి తరలించారు. మాజీ ఎంపీపీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ సుజాత, రమేశ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


విధుల్లో నిర్లక్ష్యం వద్దు

రామగిరి: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని ఎంపీడీవో శైలజారాణి, తహసీల్దార్ సుమన్ ఆదేశించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయా గ్రామాల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, రోడ్లపై నీరు నిలిస్తే వెంటనే తొలిగించే ఏర్పాట్లు చేయాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నూతన రేషన్‌కార్డుల ప్రక్రియలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే విచారణ పూర్తి చేయాలని సూచించారు. ఎంపీవో ఉమేశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వరరావు

జ్యోతినగర్: ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ కోటేశ్వర్‌రావును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లో బుధవారం ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గుమ్మడి కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మహాలక్ష్మి పథకం విజయోత్సవాలు



మాట్లాడుతున్న శశిభూషణ్ కాచే

మంథని: మహాలక్ష్మి పథకాన్ని అవహేళన చేశారని, కానీ నేడు విజయవంతంగా అమలు చేయడమే కాకుండా విజయోత్సవాలు నిర్వహించుకున్నామని టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే అన్నారు. మహాలక్ష్మి పథకం 200కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి మరో మైలురాయిని నెలకొల్పిన సందర్భంగా మంథని బస్‌స్టేషన్‌లో మహిళలతో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఆర్టీఏ మెంబర్ మంథని సురేశ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, యూత్ పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా మీడియా ఇన్‌చార్జి అరెల్లి కిరణ్, కాసిపేట బాపు, డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మండల కేంద్రంలో హనుమాన్ నగర్‌లో విద్యుత్ తీగలు ప్రమాదంగా ఉన్నాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నివాస గృహాలకు అతి సమీపం నుంచి విద్యుత్ తీగలు ఉండడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కరించడం లేదని వాపోయారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని హనుమాన్‌నగర్ వాసులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు బుధవారం జీఎం నరేంద్ర సుధాకర్‌రావు ఆదేశాల మేరకు క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. 164 క్వార్టర్లు ఖాళీ ఉండగా ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోసం 88మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఎస్ఓటూ జీఎం ఎం.రాంమోహన్ తెలిపారు. 22 మంది ఉద్యోగులు హాజరై 12 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారని, వారికి త్వరలోనే అలాట్‌మెంట్ లెటర్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రాంచంద్రారెడ్డి, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీవైపీఎం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్ విభాగం అధికారి మణీదీప్‌రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య పాల్గొన్నారు.

ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు



జ్యోతినగర్: జెండా ఎగురవేస్తున్న కనకయ్య



యైటింక్లయిన్‌కాలనీ: కాంట్రాక్ట్ కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్(ఎన్టీపీసీ యూనిట్– బీఎంఎస్ అనుబంధం) అధ్యక్షుడు బండారి కనకయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లూరి పురుషోత్తం, వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజుకుమార్, కోశాధికారి లెక్కల పవన్, ఆర్గనైజర్ లోకనాథం పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ బీఎంఎస్ కార్యాలయంలో బుధవారం బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఓసీపీ–3మైన్స్‌లో, కాలనీ యూనియన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం కాలనీ బీఎంఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆర్జీ–2 ఏరియా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సన్మానించారు. బీఎంఎస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు చవ్వ మహేశ్, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, ఆర్జీ–2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్‌రావు, హరీశ్, శ్రీనివాస్, శివాజీ, రవి, శ్రీనివాస్, జనార్దన్, నరేశ్, మల్లికార్జున్, లింగంనాయక్ పాల్గొన్నారు.

రామగిరి: ఆర్జీ–3 ఏరియాలో బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. సెంట్రల్ కమిటీ సభ్యుడు పొన్నంనేని వేణుగోపాల్‌రావు ఏరియాలోని వివిధ గనుల్లో, సెంటినరికాలనీ బీఎంఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఏరియా బ్రాంచ్ సెక్రటరీ రౌతు రమేశ్, నాయకులు మర్రి సంతోష్, విద్యాసాగర్, జానీ పాషా, నర్సయ్య, మహేశ్ పాల్గొన్నారు.

మెడికల్ కార్డు రెన్యూవల్‌కు చివరి అవకాశం

గోదావరిఖని: సింగరేణి రిటైర్డ్ కార్మికులు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకొనేందుకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది నవంబర్‌లో ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు ఏరియాలో 494 మంది అందజేయలేదన్నారు. పాక్షికంగా లైఫ్ సర్టిఫికెట్ ఉద్యోగులు 745 మంది ఉన్నారు. కార్డు రెన్యూవల్ చేయించుకోకపోతే వారికి వైద్యసేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. వెంటనే సంబంధిత ధృవపత్రాలను ఆన్‌లైన్‌లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఏరియా పర్సనల్ విభాగంలో సంప్రదించాలన్నారు.

పండగలు సంస్కృతికి ప్రతీక



మోడల్‌స్కూల్‌లో గోరింటాకు వేడుకలు

కాల్వశ్రీరాంపూర్: పండగలు, బోనాలు సంస్కృతికి ప్రతీకలని ప్రిన్సిపాల్ ఎ.పోచయ్య అన్నారు. మోడల్‌స్కూల్‌లో ఆషాఢమాసం సందర్భంగా బుధవారం బోనాల వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయినులు, విద్యార్థినులు గోరింటాకు వేడుకలు జరుపుకున్నారు.

సింగరేణి ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని వినోభనగర్‌లో బుధవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన 120 మందికి ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, డీఎంవో డాక్టర్ హర్షిత్ అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ తదితర రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మెడికవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, డివిజన్‌కు చెందిన రాజు, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీశ్, రమేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.